

గచ్చిబౌలిలోని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ట్రిపుల్ఐటి) 22వ స్నాతకోత్సవాన్ని శనివారం గచ్చిబౌలి పరిధిలోని బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం శాంతిసరోవర్‌లో గల గ్లోబల్‌పీస్ ఆడిటోరియంలో నిర్వహించారు. ట్రిపుల్ఐటిలో కోర్సులు పూర్తిచేసి స్నాతకోత్సవంలో పట్టాలు అందుకున్న ఆనందంలో విద్యార్థులు, సాంప్రదాయ వస్త్రధారణతో విచ్చేసి ఆకట్టుకున్నారు



హైదరాబాద్ వార్త

# ముసురుతో ముసురుకుంటున్న వ్యాధులు

## జ్వరాలు పెరిగే అవకాశం

**వర్షాలు కురుస్తున్నాయి.. జాగ్రత్తలు తీసుకోవాలి ❒ అప్రమత్తతోనే ఆరోగ్యం**

వర్షాకాలం కావడంతో హైదరాబాద్ నగరంలో రకరకాల జ్వరాల తాకిడి ప్రారంభమైంది. గాలి, నీరు, ఆహారం ఈ మూడింటి ద్వారా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జ్వరాల ఓపీ పెరుగుతుండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో జ్వరాలబారిన పడ్డ వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోందది.

హైదరాబాద్, జూలై 22 ప్రభాతవార్త: నగరంలోని ఫీవర్ ఆసుపత్రి, గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల సహా నిమ్స్‌లో ఔట్‌పేషెంట్ల సంఖ్య 20 నుంచి 25 శాతానికి పెరిగింది. ఫివర్ ఆసుపత్రికి రోజూ వచ్చే రోగుల సంఖ్య 250 నుంచి 300లోపు ఉండగా విపరీంగా వర్షాలు పడడంతో పాటు జ్వరాల తీవ్రత అధికంగా ఉండడం, జలుబు, దగ్గు, జ్వరంతో వస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. నగరంలోని శివారు ప్రాంతాలతో పాటు నగరంలో రెండు, మూడు రోజుల నుంచి విపరీతంగా వర్షాలు కురుస్తుండడంతో వాతావరణంలో మూర్పులు రావడంతో జ్వరం, దగ్గు, శ్వాస సంబంధ కేసులు పెరిగాయి. సీజన్ ఆరంభంలోనే ఈ పరిస్థితి ఉండడం ప్రస్తుతం వర్షాలు భారీగా పడుతుండడంతో ఈ వ్యాధుల తీవ్రత పెరిగి వీటి బారినపడే వారి సంఖ్య అధికంగా ఉంటుందని చెప్పవచ్చు. ప్రధానంగా ఇన్‌ఫెక్షన్‌ల వ్యాప్తి చెందే అవకాశం అధికంగా ఉండడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గాలి,నీరు, ఆహారం ఈ మూడింటి ద్వారా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే వారు చిన్న పిల్లలు, వయోవృద్దులు, గర్భిణులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులు సూచిస్తున్నారు. వైరల్, బ్యాక్టీరియల్ జ్వరాలు, డెంగి, శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, నీటి కాలుష్యంతో



వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో క్యూకట్టిన రోగులు

డయేరియా, టైఫాయిడ్, నిల్వ నీటితో దోమలు పెరిగి మలేరియా వ్యాప్తి చెందే అవకాశం ఉందని, కాచి వడపోసిన నీరు లేదా శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని, గోరువెచ్చని నీరు తాగడం ద్వారా గొంతు సంబంధ సమస్యలు లేకుండా చూసుకోవచ్చని, కొంచెం గొంతు నొప్పి అనిపించినా ఉప్పునీటితో పుకిలించాలని, బయటి ఆహారానికి దూరంగా ఉండాలని, ఆహారం ఎక్కువ సేపు బయట ఉంచితే బ్యాక్టీరియా చేరి చెడిపోయే అవకాశం ఉండడంతో, ఎప్పటికప్పుడు తయారు చేసుకుని వేడివేడిగా ఆహారాన్ని తీసుకోవాలని వైద్య అధికారులు సూచిస్తున్నారు. తుమ్మిన్నప్పుడు, దగ్గినప్పుడూ వచ్చే తుంపర్ల ద్వారా బ్యాక్టీరియా వ్యాపి చెందే ప్రమాదం ఉందని వైద్యులు వివరించారు. ఆ సమయంలో రుమాలును అడ్డుపెట్టుకోవడం, మాస్క్ కూడా రక్షణ కల్పిస్తుందని,ఎక్కువ మందది ఉన్న చోట, గుంపుల్లోకి వెళ్లినప్పుడు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని, మధుమేహాలు, చికిత్సలో భాగంగా స్టెరాయిడ్‌లు వాడే వారు, క్యాన్సర్ వ్యాధితో బాధపడేవారు సహా వివిధ అనారోగ్య సమస్యలు ఎదుర్కొనేవారు, బాధపడేవారు సహా వివిధ అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే వారని, ఇన్‌ఫెక్షన్‌ల ప్రభావానికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని, వారంతా ప్రత్యే జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులు సూచించారు.

# సిఐటియు ఐద్వా ఆధ్వర్యంలో బేగంబజార్‌లో నిరసన ర్యాలీ

అఫ్జల్‌గంజ్,జూలై 22ప్రభాతవార్త:బిజెపి అధికారంలో ఉన్న మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై చెలరేగుతున్న దౌర్జన్యాలు అరికట్టే చర్యలు తీసుకోకుండా నిందితుల వైపు మద్దతుగా ఉన్న రాష్ట్ర బిజెపి ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ తక్షణమే రాజీనామా చేయాలని ఐద్వా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం హైదరాబాద్ సౌత్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు ఎం.లక్ష్మమ్మ,పి.శశికళ, సిఐటియూ గోషామహల్ జోన్ కన్వీనర్ కె.జంగయ్య,జిల్లా నాయకులు పి.నాగేశ్వర్‌లు డిమాండ్ చేశారు.శనివారం మణిపూర్‌లో మహిళలను వివస్త్రను (నగ్నంగా)చేసిన సంఘటనకు నిరసనగా రెండు సంఘాల ఆధ్వర్యంలో ముస్లింజంగ్ పూల్ భూలక్ష్మిదేవాలయం సమీపం నుంచి బేగంబజార్ ఛౌరస్తా వరకు మహిళాలు, కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్లేకార్డులు, జెండాలు పట్టుకుని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈసందర్బంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఒక వైపు భేటి బచావో..అంటున్న బిజెపి నాయకుల పాలనలో సామాన్య గిరిజన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అగ్రహా ం వ్యక్తం చేశారు.ఇదే విధంగా 80 రోజులుగా జరుగుతున్నాయని స్వయనా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గు చేటన్నారు.ఈ మాటలు అక్కడి బిజెపి ప్రభుత్వ మనువాద వైఖరిని తెలియ చేస్తుందన్నారు.

ఈ ఘటన బయటకు రాకుండా ఇంటర్నెట్ సేవలను 80 రోజులుగా నిలిపివేశారన్నారు. నిందు తుల ఆగడాలు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. ఈ ఘటనలపై తక్షణమే పాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి నిందితులను యావజ్జీవ కారాగార శిక్షలు వేయాలని డిమాండ్ చేశారు.బిజెపి విధానాలపైస్వయంగా సుప్రీంకోర్టు అగ్రహాం వ్యక్తం చేశాక గత్యంతర లేని కొందరు నిందితులు అరెస్ట్ చేశారని వారు అగ్రహాం వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో శివ,ఎం.రాజు, ఎన్.కిరణ్,నారాయణ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మనసు పలికిన సజావు సంసారం సుఖమయం

**శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్**





కథాసంకలనం ఆవిష్కరిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్ తదితరులు

రవీంద్రభారతి, జూలై 22 ప్రభాతవార్త : రచయిత జాలాది మనసు పలికిన.. ది సంసారం సజావుగా ఉంటే మనిషిది సుఖమయ జీవితమని, లేకపోతే వయస్సుకంటే ముందే ముసలైపోతారని, భార్యభర్తలు మనస్పర్థలున్నా ఒకరికొకరు క్షమించుకొని సర్దుకుపోతే అన్యోన్యంగా జీవిస్తారన్న శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ .... జాలాది రచించిన మనసు పలికిన కథాసంకలనంలో కథల్లోని సారాంశమే ఇందుకు నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, పాలపిట్ట బుక్స్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి సమావేశ మందిరంలో జాలాది రత్నసుధీర్ రచించిన మనసు పలికిన ... కథా సంకలనం ఆవిష్కరణ సభ ఘనంగా జరిగింది, కథారచయిత సి.ఎస్.రాంబాబు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వాపాధ్యక్షుడు పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ రచయిత జాలాది రత్నసుధీర్, ఆత్మీయ అతిథులు ఎ.దినకరబాబు, విహారి, గుడిపాటి తదితరులతో కలిసి జాలాది రత్నసుధీర్ రచించిన కథా సంకలనం మనసు పలికిన ... పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. చివరిగా రచయితను అతిథుల చేతులమీదుగా ఘనంగా సత్కరించారు.

# భారీ వర్షాలతో ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి తలసాని**

ధర్నాచౌక్, జూలై 22, ప్రభాతవార్త: భారీ వర్షాలతో ఎలాంటి ఆస్థి, ప్రాణ నష్టాలు జరగకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తెలిపారు. శనివారం హుస్సేన్‌సాగర్ రిజర్వాయర్ నీటి మట్టం, దిగువకు నీటి విడుదల, నాలా పరీవాహక ప్రాంతాలను ఆయన స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, జీహెచ్ఎంసీ కమీషనర్ రోనాల్డ్ రోస్, వివిధ శాఖల అధికారులతో కలసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయని, నాలుగు రోజులు కూడా వర్షాలు పడే సూచనలు ఉన్నాయి కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల కారణంగా ఎటు వంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం కూడా సన్నద్ధంగా ఉందని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ కార్యాలయంలో కంట్రోల్‌రూం ఏర్పాటు చేశామని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు అధికారులు స్పందిస్తున్నారని తెలిపారు. అత్యవసర సేవల కోసం ప్రజలు జీహెచ్ఎంసీ కంట్రోల్ రూంకు కాల్ చేయాలని సూచించారు. వర్షాలు పడితే బేగంపేట, అంబర్‌పేట, ముషీరాబాద్, రసూల్‌పురా, పికెట్ వంటి ప్రాంతాలలో నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే వారని, నేడు అటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ముందస్తుగా అధికారులను అప్రమత్తం చేసి, పటిష్టమైన చర్యలు తీసుకోవటం జరిగిందని తెలిపారు. నగరంలో 437 జీహెచ్ఎంసీ బృందాలు, 27 డీఆర్ఎఫ్ బృందాలు నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ రవికిరణ్, ఈఈ శ్రీనివాస్, స్టీల్ బ్రిడ్జ్ ఈఈ గోపాల్, డీఎంసీ తిప్పర్తి యాదయ్య, ఏఎంహెచ్ఓ మైత్రేయి, డీఈ సన్నీ, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహా, స్థానిక డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యాం యాదవ్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు రాకేష్, సీనియర్ నాయకులు ముఠా నరేష్, సాయికృష్ణ, పొత్తుల శ్రీకాంత్ పాల్గొన్నారు.



హుస్సేన్ సాగర్ పరీవాహక ప్రాంతాలను అధికారులతో కలసి పర్యవేక్షిస్తున్న మంత్రి తలసాని

# నిండు కుండల్లా మారిన జంట జలాశయాలు

**హిమాయత్ సాగర్ 6.గేట్లు 2.ఫీట్లు ఎత్తిన అధికారులు**

**ఇన్‌ఫ్లో 3,500 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 4,200 క్యూసెక్కులు**

**అప్పా నుంచి రాజేంద్రనగర్ వెళ్లే సర్వీసు రోడ్డు పైనుంచి పారుతున్న వరద**



హిమాయత్ సాగర్ జలాశయం ఆరు గేట్ల నుంచి దిగువకు నీరు వస్తున్న దృశ్యం

నార్సింగి, జూలై 22 ప్రభాతవార్త : రాజధాని హైదరాబాద్ మహానగర శివారుల్లో ఉన్న జంట జలాశయాలైన గండిపేట, హిమాయత్ సాగర్‌లు నిండుకుండల్లా మారాయి. గత నాలుగులు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఈ జలాశయాల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. వికారాబాద్, శంకర్‌పల్లి, మోమిన్‌పేట, చేవెళ్ల, మొయినాబాద్ మండలాల నుంచి వాగులు, వంకలు పొంగి జంట జలాశయాల్లో కలుస్తున్నాయి. హిమాయత్ సాగర్ జలాశయం పూర్తి సామర్థ్యం 1763.50 అడుగులు కాగా శనివారం పూర్తి స్థాయిలో నీరు వచ్చింది. దీంతో అధికారులు ఈ జలాశయం వద్ద ఆరు గేట్లను 2.ఫీట్ల మేర ఎత్తి దిగువన ఉన్న ఈసీ వాగులోకి వరద నీటిని వదిలి పెట్టారు. పెద్ద ఎత్తున నీరు రావడంతో తెలంగాణ పోలీసు అకాడమి నుంచి రాజేంద్రనగర్ వైపుకు వెళ్లే సర్వీసు రోడ్డు పూర్తిగా మునిగిపోయింది. దీంతో అధికారులు ఈ సర్వీసు రోడ్డుపై రాకపోకలను రద్దు చేశారు. పెద్ద ఎత్తున పారుతున్న నీటిని చూసేందుకు చుట్టు పక్కల ప్రజలతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు వస్తున్నారు. ఫొటోలు, సెల్ఫీల మోజులో పడి ప్రమాదవశాత్తు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయే అవకాశం ఉందని, ప్రజలెవ్వరూ ఇటు వైపు రావద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. గత ఏడాది ఇదే సర్వీసు రోడ్డుపై పారుతున్న వరద నీటిలో ఓ వ్యక్తి చిక్కుకోవడంతో పోలీసులు వెళ్లి కాపాడారు. మళ్లీ అలాంటి ప్రమాదం జరుగకుండా ఉండేందుకు ఈ సారి రోడ్డును మూసి వేసి, అక్కడ పికెట్‌ను ఏర్పాటు చేశారు. హిమాయత్ సాగర్‌లోకి ఇన్‌ఫ్లో 3,500 క్యూసెక్కులు వస్తుండగా అధికారులు 4,200 క్యూసెక్కుల నీటిని ఈసీ వాగులోకి వదులుతున్నారు. ఇక గండిపేట జలాశయం పూర్తి సామర్థ్యం 1790అడుగులు కాగా శనివారం సాయంత్రానికి 1786.అడుగులకు చేరుకుంది. వర్షాలు కురిసి మరో నాలుగు అడుగులు నీరు వస్తే అప్పుడు గేట్లు ఎత్తే అవకాశం ఉంది. కిస్మత్‌పూర్, లంగర్‌హౌస్ బాపూఘాట్, కార్వాన్, జియాగూడ ప్రాంతాలలో మూసీ నది ఉధృతంగా పారుతుంది. అధికారులు పరివాహక ప్రాంత ప్రజలను ముందు జాగ్రత్తలో భాగంగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# అండర్ 15 ఆప్టిమిస్ట్ బాలుర ఛాంపియన్ ఏకలవ్య బాతం

**బాలికల్లో స్వర్ణం కోసం పోటీ పడుతున్న దీక్షిత, షాగున్**

**హుస్సేన్‌సాగర్‌లో ఉత్సాహంగా సాగుతున్న మాన్‌సూన్ రెగట్టా పోటీలు**





హైదరాబాద్, జూలై 22,ప్రభాతవార్త: ప్రతిష్టాత్మకమైన మాన్‌సూన్‌రెగట్టా ర్యాంకింగ్ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌లో మధ్యప్రదేశ్‌కు చెందిన ఏకలవ్య భాతం అండర్ 15 అప్టిమిస్టిక్ బాలుర విభాగంలో బంగారు పథకం కైవసం చేసుకున్నారు. ఎన్‌బిఎస్సీ గోవాకు చెందిన శరణ్య జాదవ్, అజయ్ గజ్జి రజతం, కాంస్య కోసం పోరాడుతున్నారు. ఈటోర్నిలో ఆరంభం నుంచి సత్తా చాటుతున్న ఏకలవ్య బాతం శనివారం జరిగిన రెండు రేసుల్లో అగ్రస్థానం సాధించాడు. దీంతో 11 రేసుల తర్వాత 15పాయింట్లతో నిలిచిన బాతం మరోరేసు మిగిలుండగానే మాన్‌సూన్ రెగట్టా ట్రోఫీతోపాటు ఎస్‌హెచ్‌బాబు మెమోరియల్ ట్రోఫీ రెండింటినీ గెలిచి రికార్డును సమం చేసి చరిత్ర సృష్టించాడు. ఇదివరకు యాచ్‌క్లబ్ ఆఫ్ హైద రాబాద్‌కుకు చెందిన ప్రీతి కొంగర 2019లో ఈఫీట్‌ను సాధించింది. ప్రస్తుతం ఆమె నెదర్లాండ్‌లో ప్రపంచ ఛాంపియన్‌షిప్ బరిలో నిలిచింది. అండర్ 15 అప్టిమిస్టిక్ విభాగంలో శుక్రవారం వరకు తిరుగులేని తెలంగాణ సెయిలర్ దీక్షిత కొమరవెల్లి శనివారం కాస్త తడబడింది. అయితే 52 పాయింట్లతో ఆమె అగ్రస్థానంలో ఉండగా..రెండు పాయింట్ల అంతరాన్ని తగ్గించిన మధ్యప్రదేశ్‌కు చెందిన షాగున్ ఝూ (55) స్వర్ణపతక బరిలోకి వచ్చింది. అండర్ 19 మిక్స్‌డ్ ఇంటర్నేషనల్ క్లాస్ విభాగంలో అగ్రస్థానంలో ఉన్న తెలంగాణ జంట ధరణి లావేటి –వడ్ల మల్లేష్ (16పాయింట్లు ) 10,11వ రేసుల్లో నిరాశ పరిచింది. దాంతో మధ్యప్రదేశ్‌కు చెందిన నాన్సీ –అనురాజ్ సెంథవ్ జంట (18 పాయింట్లు ) రెండు పాయింట్ల అం తరాన్ని తగ్గించి రెండోస్థానంలో ఉన్నారు. నాన్సీ చేసిన ఫిర్యాదుతో అంతర్జాతీయ జ్యూరీ 10వ రేసులో ధర ణి – మహేష్ జంటను అనర్హులుగా ప్రకటించింది. ఈనేప థ్యంలో అండర్ 19 మిక్స్‌డ్ క్లాస్, అండర్ 15 బాలికల క్లాస్‌లో తెలంగాణ, ఎన్ఎస్ఎస్ మధ్యప్రదేశ్ సెయిలర్ల మధ్య ఆఖరి 12వ రేసు రసవత్తరంగా జరగనుంది. ఆదివారం చివరి రేసును సర్జన్‌వైస్ అడ్మిరల్ ఆర్టిసారిన్ ఉదయం 10గంటలకు జెండా ఊపి ప్రారంభిస్తారు. సాయంత్రం 4గంటలకు బహుమతి ప్రధానోత్సవానికి ఏవీఎస్ఎం అడ్మిరల్ ,ఛీఫ్ ఆఫ్ పర్సనల్ ఇండియన్ నేవీ కృష్ణ స్వామినాథన్ అధ్యక్షత వహించనున్నారు.



పసిపాపను శిశువిహార్‌కు అప్పగిస్తున్న పోలీసులు

## చెట్ల పొదల్లో పసిపాప

తార్నాక, జులై 22 ప్రభాతవార్త: మానవత్వం మరిచిన ఓ తల్లి చెట్లపొదల్లో పసిపాపను పారవేసిన విషాదకర సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మల్లేషం సాల్వేరు కథనం ప్రకారం. ఒ.యూ పరిధిలోని జామై ఉస్మానియా బిడ్జి వద్దగల చెట్లపొదల్లో శనివారం ఉదయం 6గంటల ప్రాంతంలో స్థానికులకు పసిపాప ఏడూస్తున్నట్లు కేకలు వినిపించాయి. దీంతో చెట్లపొదల్లోకి వెళ్లిచూడగా సుమారు 20 రోజుల క్రితం జన్మించిన పాప కనిపించింది. వెంటనే వారు పాపను ఎత్తుకొని పోలీస్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. మహిళా పోలీసులు పసిపాపను చేరదీసి వెంటనే యూసూఫ్ గూడలోని శిశువిహార్‌కు వెళ్లి పాపను అప్పగించారు.

## చార్మినార్ ఎసిపికి ఉత్తమ సేవా పతకం



చార్మినాం ఏసిపి రుద్రభాస్కర్‌ను సన్మానిస్తున్న శాంతి సంక్షేమ సంఘం ప్రతినిధులు

చార్మినార్,జూలై 22 ప్రభాతవార్త : విధి నిర్వాహణలో క్రమశిక్షణతో మంచి సేవలు అందించినందుకు పాతబస్తీలో అత్యంత కీలకమైన చార్మినార్ ఏసిపి రుద్రభాస్కర్‌కు ఉత్తమ సేవా పతకం లభించింది.రాష్ట్ర ప్రభత్వం ఇటీవల చార్మినార్ ఏసిపి రుద్రభాస్కర్‌కు ఉత్తమ సేవా పతకం ప్రకటించింది.ఈ నేపధ్యంలోనే పాతబస్తీకి చెందిన శాంతి సంక్షేమ సంఘం ప్రతి నిధులు ఖాలీద్‌తో పాటు పలువురు శనివారం చార్మినార్ ఏసిపి రుద్రభాస్కర్‌ను కలిసి శాలువ కప్పి అభినం ధించారు. 1996 బ్యాచ్‌కు చెందిన రుద్ర భాస్కర్ పాతనగరంలో కీలకమైన కాలాపత్తర్,చాంద్రాయణగుట్ట,చిలకలగూడ పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు.ఏసిపిగా పదోన్నతి పొంది ట్రాఫిక్ అడ్మిన్‌గా విధులు నిర్వహించిన రుద్రభాస్కర్ ప్రస్తుతం చార్మినార్ ఏసిపిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈసందర్బంగా చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్ మాట్లాడుతూ ఉత్తమ సేవాపతకం లభించటం సంతోషంగా ఉందని తెలిపారు.

## ముగ్ధమనోహారం నవరసభరితం భరతనాట్యం



నాంపల్లి, జూలై 22 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సంస్థ మైత్రీ నాట్యాలయ స్కూల్ ఆఫ్ భరతనాట్యం, కూచిపూడి ఆధ్వర్యంలో బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో శిర్నికాంత్ శిష్యురాలు కోవెలమూడి తరిణి భరతనాట్య రూపకం సమర్పణ ఎంతో అద్భుతంగా ముగ్ధమనోహారం, నవరసభరితంగా విచ్చేసిన అశేష ప్రేక్షకులను, కళాప్రియులను మంత్రముగ్ధులను చేసింది. తరిణి ముందుగా రాగమాళిక రాగంలో గణేశ పంచరత్నం అంశంతో ప్రారంభించి; రేవతిరాగం ఆదితాళంలో భో శంభో; షణ్ముఖప్రియ రాగం, ఆదితాళంలో వర్ణం; హిందూళరాగం, కందచాపు తాళంలో దేవదేవం భజే; ఖామాసరాగం ఆదితాళంలో జావళి; భూపాలరాగం ఆదితాళంలో తిల్లానా తదితర అంశాలను రసరమ్యంగా ప్రదర్శించి మంగళంతో ముగించి ప్రశంసలందుకుంది. నాట్యగురువు కాంత్ నట్టువాంగం, కె.చంద్రరావు గాత్రం, ఎం.చంద్రకాంత్ మృదంగం, కె.సాయికుమార్ వయోలిన్, ప్రమోద్ వేణువుతో అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ అతిథులు, నాట్యగురువులు తరిణిని ఎంతగానో అభినందించి, ఘనంగా సత్కరించి శుభాశీస్సులు అందించారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

**ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్**



లంగర్‌హౌస్ విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తున తేరుపల్లి

మెహిదీపట్నం, జులై 22, ప్రభాతవార్త : ఎడ తెరుపు లేకుండా వర్షా లు కురుస్తుండడంతో అధికారులు నిత్యం ప్రజలకు అందు బాటులో ఉండాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. బస్తీలు, కాలనీలలో నెలకొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. శనివారం లంగర్‌హౌస్ డివిజన్‌కు చెందిన మజ్లిస్ పార్టీ నాయకురాలు తేరుపల్లి సునంద ప్రశాంత్‌నగర్ ఫేజ్–1లో నెలకొంటున్న వీదిలైట్లు, చెత్తకుప్పల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెల్లగా వెంటనే లైట్లను ఏర్పాటు చేయడంతో పాటు చెత్తకుప్పలను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా కౌసర్ మోహియుద్దీన్ మాట్లాడుతూ..వర్షాలు కురుస్తుం డడంతో డ్రైనేజీలు పొంగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. స్థానికంగా ఉంటున్న పార్టీ నేతలు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఆమె వెంట లంగర్‌హౌస్ డివిజన్ ప్రశాంత్‌నగర్ ఫేజ్–1కు చెందిన స్థానికులు ఉన్నారు.

## మహిళలపై అత్యాచారాలు హత్యలను నిరసిస్తూ సిపిఎం ర్యాలీ

చిక్కడపల్లి, జూలై 22 ప్రభాతవార్త: మణిపూర్‌లో మహిళలపై అత్యాచారాలు హత్యలను నిరసిస్తూ, మణిపూర్ బిజెపి ముఖ్యమంత్రి తక్షణమే గద్దె దిగాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో నగర కార్యాలయం గోల్కొండ క్రాస్‌రోడ్స్ నుంచి ఆర్టీసి క్రాస్‌రోడ్స్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

## ఎస్ఎన్‌డిపీ పనులతో సత్ఫలితాలు : ఎమ్మెల్యే


వరద నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**ఎల్.బి.నగర్, జూలై 22 ప్రభాతవార్త :** ఎస్ఎన్‌డిపీ పనులు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. గత 4 రోజులుగా కురుస్తున్న వర్షాల నేపద్యంలో శనివారం ఉదయం గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే కోదండ రాంనగర్, వివినగర్‌కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. వివినగర్ దగ్గర జరుగుతున్న పైపులైన్ పనుల దగ్గర చెత్తచెదారం తట్టడంతో మురుగు నీరు కాలనీలోకి వస్తుందని కాలనీవాసులు ఎమ్మెల్యేకు తెలుపడంతో వెంటనే అక్కడ ఉన్న చెత్తచెదారం తొలగింప చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వరద ప్రవాహం తగ్గడానికి గేట్లు ఎత్తివేయడంతో కొన్ని కాలనీలలో వరదనీరు చేరడంతో పరిస్థితిని గమనించి గేట్లు మూసివేయడం జరిగిందన్నారు. అలాగే సరూర్‌నగర్ చెరువులో 3వ గేటు ఏర్పాటు చేశామన్నారు. గేటు ఏర్పాటు చేయడంవల్ల ప్రస్తుతం కోదండరాంనగర్, వివినగర్‌కాలనీలు ముంపు సమస్యలనుంచి విముక్తి లభించిందన్నారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తి అయ్యాయన్నారు. అయితే ఇంకా మరి కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని కూడా ప్రణాళిక బద్దంగా పూర్తి చేస్తామని తెలిపారు.

## ఆండాళ్ నిలయంలో తిరు నక్షత్ర ఉత్సవాలు


ఆండాళ్ నిలయంలో ఉత్సవాలు నిర్వహిస్తున్న లక్ష్మీదేవి, రూపాదేవి తదితరులు

**మలక్‌పేట, జూలై 22 ప్రభాతవార్త :** మూసారాంబాగ్ ఆండాళ్ నిలయంలో అధిక శ్రావణ శుక్ల చవితి శనివారం రోజున తిరు నక్షత్ర ఉత్సవాలను నిర్వాహకులు ఎ.లక్ష్మీదేవి, రూపాదేవిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 10.30 గంటలకు అభిషేకం, అర్చన, తనియ విన్నపము, 108 గంగళములతో అక్కారి వడిశల్ ప్రసాద నివేదన, తీర్థ ప్రసాద గోష్టి, వడినింపే కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించినట్లు తెలిపారు. గత 40 సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యను పరిష్కరించేలా చర్యలు : ప్రేమ్‌కుమార్


కాలనీలో నెలకొన్న సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

**మల్కాజిగిరి, జూలై 22 ప్రభాతవార్త :** ఈస్ట్‌ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలో వర్షానికి జలమయమైన సత్యరాఘవేంద్రకాలనీలో కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. భారీగా కురిసిన వర్షానికి డ్రైనేజి ఓవర్ ఫ్లో అవుతుందని సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, నాయకులు డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, నవీన్‌యాదవ్, సంపత్‌రావు, కిషోర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జెండాను ఎగురవేస్తాం : భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, జూలై 22 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో బిజెపి జెండాను ఎగురవేస్తామని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డిని భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో బిజెపి పటిష్టమవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యపరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సందడి సురేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, గౌర దేవేందర్, కొప్పుల దినేష్, సురేందర్, సంతోష్ పాల్గొన్నారు.

## ఆలయాల వద్ద మౌళిక సదుపాయాలు : బన్నాల

**ఉప్పల్, జూలై 22 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్‌లో బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయాల వద్ద తగు ఏర్పాట్లు చేసినట్లు బిఆర్ఎస్ సీనియర్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ డిఇ నిఖిల్‌రెడ్డి, ఎఇ రాజ్‌కుమార్‌లతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం, రోడ్లు ఇతర సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు కొండల్‌రెడ్డి, కె.జగన్, నారాయణరెడ్డి, శ్రీనివాస్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీహోమ్స్ కాలనీ అధ్యక్షునికి మంత్రి పరామర్శ

**సరూర్‌నగర్, జూలై 22 ప్రభాతవార్త:** సతీ వియోగం పొందిన మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ గాయత్రీహోమ్స్ కాలనీ అధ్యక్షుడు పద్మాచారిని శనివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. పద్మాచారి సతీమణి భారతి మృతి చెందారనే విషయం తెలుసుకున్న మంత్రి ఆయన నివాసానికి వచ్చి నివాళులర్పించారు. అనంతరం పద్మాచారిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, బొక్క రాజేందర్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, నాయకులు దీప్‌లాల్ చౌహాన్, సిద్దాల బీరప్ప, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కులు

**ఉప్పల్, జూలై 22 ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి నిరుపేదలకు ఒక వరంలాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం లబ్దిదారులకు మంజూరైన సిఎం సహాయనిధి చెక్‌లను ఆయన చేతుల మీదుగా అందజేశారు. షేక్ జాకీర్ హుస్సేన్‌కు రూ.12వేలు, దివ్య రూ.60వేలు చెక్‌లు మంజూరైనట్లు తెలిపారు. అర్హులైన పేదలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు వెంకటేశ్వరరెడ్డి, రవీందర్‌రెడ్డి, పల్లె నర్సింగ్‌రావు, గుడి మధుసూధన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్‌గా అనిల్

**ఉప్పల్, జూలై 22 ప్రభాతవార్త :** తెలంగాణ యూత్ కాంగ్రెస్ మల్కాజిగిరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా కరిపే అనిల్‌కుమార్ వంజరి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ నేతల నుంచి నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోని కిందిస్థాయి కార్యకర్తలను కలుపుకునిపోయి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పార్టీ కోసం పనిచేసేవారికి గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, పార్టీ సీనియర్ నేతలు కరిపే శంకర్, జిల్లా అధ్యక్షుడు శ్రవణ్‌లను కృతజ్ఞతలు తెలిపారు.

## రూ.130 కోట్లతో నాలాల అభివృద్ధి - శాశ్వత పరిష్కారానికి కృషి : మంత్రి సబితారెడ్డి


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

**ఎల్.బి.నగర్, జూలై 22 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని నాలాల అభివృద్ధి కోసం సిఎం కేసీఆర్ 130 కోట్ల నిధులు కేటాయించారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆర్‌కెపురం డివిజన్ అల్కాపురి రోడ్‌నెంబర్18లో యూజీడి పైప్‌లైన్, ఈస్ట్‌యాదవనగర్‌లో రూ.40లక్షలతో చేపట్టే డ్రైనేజీ ఆర్‌సీసీ లైన్ అభివృద్ధి పనులకు శనివారం ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డితో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సబిత మాట్లాడుతూ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. వర్షపునీరు కాలనీలలో నిలవకుండా ఉండేందుకు, నాలాలను అభివృద్ధి చేసేందుకు సిఎం కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బొగ్గారపు దయనంద్‌గుప్తా, యెగ్గె మల్లేశం, జోనల్‌కమిషనర్ పంకజ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్, నియోజకవర్గ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ బిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు పటేల్ సునీతరెడ్డి, నాయకులు రిషి, రామాచారీ, సాజీద్, శ్రీనివాస్‌రెడ్డి, లింగస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి: వెంకటరమణారెడ్డి

**ఎల్.బి.నగర్, జులై 22 ప్రభాతవార్త :** విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తారని, సమయానికి ఆహారం తీసుకొని ఆరోగ్యం పట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలని ఓమ్నిహాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ వెంకట్ రమణారెడ్డి, డాక్టర్ గౌతమ్‌రెడ్డి, డాక్టర్ సందీప్‌రెడ్డిలు అన్నారు. శనివారం దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్ జోన్‌లకు సంబంధించిన జర్నలిస్టులకు ప్రమాద బీమా పాలసీలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం ఉంటేనే ఏదైనా సాధించవచ్చన్నారు. ఈ ఏడాది కూడా జర్నలిస్టుల ప్రమాధబీమా పాలసీల రెన్యూవల్ ప్రీమియం రూ.2.50 లక్షల ప్రీమియంను టాటా ఇన్సూరెన్స్ సంస్థకు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం జర్నలిస్టులు మాట్లాడుతూ గడిచిన 7 సంవత్సరాలుగా దిల్‌సుఖ్‌నగర్ జోన్, ఎల్బీనగర్ జోన్‌లకు సంబంధించిన వారే కాకుండా ఇతర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పలువురి జర్నలిస్టులకు ప్రమాధ బీమా పాలసీలు అందజేస్తున్న కొత్తపేట ఓమ్ని హాస్పిటల్ యాజమాన్యానికి జర్నలిస్టుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కటకం సుభాష్, మేకల సత్యనారాయణ, చిత్రం సైదులు, ఓరుగంటి నాగరాజు, అశోక్‌గౌడ్, నాగరాజ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగోలుగా తవ్వి వదిలేస్తున్న సీసీ రోడ్లు..

### తవ్విందెవరో తెలియదంటున్న మున్సిపల్ అధికారులు..


ఇష్టానుసారంగా తవ్వి వదిలేసిన సిసి రోడ్డు..

**నేరేడ్‌మెట్, జూలై 22 ప్రభాతవార్త:** ఆనంద్ బాగ్ చౌరస్తా నుండి ఆర్‌యూబి వరకు వెళ్ళే ప్రధాన రహదారిలో సీసీ రోడ్డును అడ్డగోలుగా తవ్వి అలాగే వదిలేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన రోడ్డును అనుమతి లేకుండా ఇష్టానుసారంగా తవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డును తవ్వడమే కాకుండా దానిని పూడ్చకుండా అలాగే వదిలేసారు. నాలుగు రోజులనుండి కురుస్తున్న వర్షానికి రోడ్డుపై నీరు పూర్తిగా నిలిచిపోతుంది. దీనివల్ల రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నారు. ఈ విషయంపై అధికారులకు సమాచారం అందించగా తమకు తెలియకుండానే రోడ్డును తవ్వడం జరిగిందని వారు తెలపడంతో స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు దర్యాప్తు చేపట్టి రోడ్డును తవ్విన వారపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## మణిపూర్ సంఘటనపై సీపీఐ ఆగ్రహం


కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మహిళలు

**హయత్‌నగర్, జులై 22 ప్రభాతవార్త:** మణిపూర్‌లో కుకీ వర్గానికి చెందిన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై అత్యాచారం చేసిన సంఘటనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం సిగ్గుచేటని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి మండిపడ్డారు. మణిపూర్ ఘటనను నిరసిస్తూ తెలంగాణ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ రావినారాయణరెడ్డికాలనీ చౌరస్తాలో నిరసన ప్రదర్శన చేపట్టి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మణిపూర్‌లో కుకీ వర్గానికి చెందిన వారిపై దాడులు చేస్తున్నా అక్కడి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని, పోలీసుల సమక్షంలోనే ఈ సంఘటన జరగడం సిగ్గుచేటన్నారు. వెంటనే అక్కడి ప్రభుత్వాన్ని భర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య కార్యదర్శి వట్టి నవనీత, అధ్యక్షురాలు కాటిఅరుణ, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, దేవమ్మ, చందన, క్రాంతి, రేణుక, లావణ్య పాల్గొన్నారు.

## కార్పొరేటర్ బిక్షపతిచారికి అందెల పరామర్శ


కార్పొరేటర్ బిక్షపతిచారిని పరామర్శిస్తున్న అందెల శ్రీరాములు యాదవ్

**సరూర్‌నగర్, జూలై 22 ప్రభాతవార్త:** మాతృ వియోగంలో ఉన్న మీర్‌పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతిచారిని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్ పరామర్శించారు. పలువురు నాయకులతో కలిసి సిర్లాహిల్స్‌లోని చారి నివాసానికి వచ్చిన శ్రీరాములు ఆయన మాతృమూర్తి కమలమ్మకు నివాళులర్పించారు. అనంతరం చారిని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూల ప్రభాకర్, మద్ది రాజశేఖర్‌రెడ్డి, కరుణానిధి, బచ్చనమోని నర్సింహయాదవ్, తిరుపతిరెడ్డి, చీలంపల్లి రాజశేఖర్, పరమేష్, శ్రవణ్, గోపినాథ్, కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత పాలన చేస్తున్న కేసీఆర్ : సామ


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సామ రంగారెడ్డి

**ఎల్.బి.నగర్, జూలై 22 ప్రభాతవార్త :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పుటి నుంచి సిఎం కేసీఆర్ మోసపూరిత హామీలతో ప్రజలను ప్రతిసారి మోసం చేస్తూనే ఉన్నారని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆరోపించారు. ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా చైతన్యపురి డివిజన్ సత్యానగర్‌కాలనీలో శనివారం సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ రంగా నరసింహగుప్తాతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు సమస్యలను గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 1999లో ఇంద్రసేనారెడ్డి నిర్మించిన రోడ్లు, డ్రైనేజిలు ఉన్నాయని, పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని దానికి అనుగుణంగా డ్రైనేజీలు, రోడ్లు నిర్మించడంలో ప్రస్తుత పాలకులు విఫలం చెందారన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరితమైన పాలన అందిస్తూ ప్రజలను మోసం చేయడమే అజెండాగా పరిపాలన కొనసాగిస్తుందని విమర్శించారు. రానున్న రోజులలో అవినీతి పాలన అంతం చేసి, రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్‌కుమార్‌యాదవ్, రుద్రపు శంకర్, కృష్ణప్రకాష్, పార్ల శివకుమార్, నవీన్‌యాదవ్, శ్రీనివాస్ కృష్ణ, వెంకన్న, సుమన్‌గౌడ్, జానకి, అంజిబాబు, అర్జున్ పాల్గొన్నారు.

## డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి : జక్కిడి


రవాణా రంగ కార్మికుల జేఏసీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జక్కిడి

**మన్సూరాబాద్, జూలై 22 ప్రభాతవార్త :** డ్రైవర్లు ఎదుర్కుంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, పీసీసీ డెలిగేట్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రవాణా రంగ కార్మికుల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... రవాణా రంగ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, డ్రైవర్ వృత్తిలో కొనసాగుతున్న వారు పేదరికంలో మగ్గుతున్నారని, వారు ఎదుర్కుంటున్న ఆర్థిక ఇబ్బందులను తొలగించి, అర్హులైన ప్రతి డ్రైవర్‌కు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే డ్రైవర్ల జీవనోపాధిని దెబ్బతీస్తున్న ఓలా, ఉబేర్ వంటి కార్పోరేట్ కంపెనీలు నిర్వహిస్తున్న యాప్‌లను రద్దుచేసి, ప్రభుత్వమే ఒక యాప్‌ను నిర్వహించాలన్నారు. కార్పొరేట్ కంపెనీలకు వెళ్తున్న కమిషన్, ప్రభుత్వ నిర్వహణలోని యాప్ ద్వారా వచ్చే లాభాలను డ్రైవర్లను ఆదుకునేందుకు ఖర్చు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు : అరుణ

**సైదాబాద్, జూలై 22 ప్రభాతవార్త:** డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. మూడుగుళ్లు, పూసలబస్తీలలో డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రవణ్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, స్థానికులు కిషన్, విజయ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోశాధికారి పాణిరావు ఆకస్మిక మృతి

**మలక్‌పేట, జూలై 22 ప్రభాతవార్త :** మాజీ అంతర్జాతీయ రిఫరీ, తెలంగాణా రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోశాధికారి, హైదరాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి, శ్రీ పాణిరావు(72) ఆకస్మిక మరణం పట్ల జాతీయ చీఫ్ కోచ్, రాష్ట్ర బ్యాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లెల గోపిచంద్, కార్యదర్శి కరెడ్ల శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు కే.లక్ష్మణ్, పి.ఆనంద్ బాబు, టిఎన్ఆర్ రవి, కోశాధికారి యువిఎన్ బాబు, సంయుక్త కార్యదర్శి సాయిబాబు, శ్రీనివాస్, సతీష్, వేంకటేశ్వరరావు, రాజశేఖర్ చందు, కార్యవర్గ సభ్యులు తదితరులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నేడు కర్మన్‌ఘాట్‌లో వైశ్యులు-ఆత్మ గౌరవ సదస్సు

**సైదాబాద్, జూలై 22 ప్రభాతవార్త:** చట్టసభల్లో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ కర్మన్‌ఘాట్‌లోని శ్రీ లక్ష్మి కన్వెన్షన్‌లో ఆదివారం నిర్వహించే 'వైశ్యులు-ఆత్మ గౌరవ సదస్సు'ను విజయవంతం చేయాలని వైశ్య వికాసవేదిక వ్యవస్థాపక ఛైర్మన్ కాచం సత్యనారాయణ గుప్తా కోరారు. జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో ఆర్యవైశ్యులకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే ఈ చర్చాగోష్టిలో మేధావులు, జర్నలిస్టులు, ఉద్యోగులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఉమ్మడి రాష్ట్రంలోని శాసనసభలో 15 మంది ప్రాతినిధ్యం వహించగా ప్రస్తుతం తెలంగాణా రాష్ట్రంలో ఒక్కరే ఉన్నారని అన్నారు. అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్లే వైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.100 కోట్ల బడ్జెట్ కేటాయించాలని ఆయన కోరారు.

## పేద విద్యార్థులకోసం రూ. 4లక్షలు అందజేత

**నేరెడ్‌మెట్, జూలై 22 ప్రభాతవార్త:** నిరుపేద ఆడపిల్లలకు వైద్య, విద్యను అందించేందుకు ద పింక్ స్వచ్ఛంద సంస్థ ఎంతో కృషి చేస్తుందని ఆ సంస్థ వ్యవస్థాపకురాలు సుధ దబ్రాల్ పేర్కొన్నారు. ద పింక్ సర్కిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సంస్థలో 150 మంది వరకు మహిళలు ఉన్నారని, ప్రతి నెల వారు తోచిన సహాయాన్ని అందించడమే కాకుండా కొంత నిధిని సమకూర్చుకొని పేద ఆడపిల్లలకు పాఠశాల, కళాశాల ఫీజులు, పేద రోగుల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంతోపాటు ఆనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు నిత్యావసర సరుకులు అందిస్తున్నామన్నారు. సంస్థ ద్వారా సేవలు చేసిన వారికి మెమోంటోలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఎస్ రావు అండ్ అసోసియేషన్ స్థాపకులు పి.ఎస్ రావు, షీటీమ్స్ కన్సల్టెంట్ రాజేష్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## నందిహిల్స్ కాలనీలో బారు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వవద్దని వినతి

**సరూర్‌నగర్, జూలై 22 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 9వ డివిజన్ నందిహిల్స్ కాలనీ ప్రధాన రోడ్డులో బార్‌కు అనుమతులు ఇవ్వవద్దని కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను కోరారు. ఈ మేరకు వారు నగరంలోని ఎక్సైజ్ కార్యాలయంలో సూపరింటెండెంట్ రవీందర్‌రావు, ఎఇఎస్ హనుమంతరావులను కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందిహిల్స్‌తో పాటు పలు కాలనీల ప్రజలకు ఇబ్బందులు ఉన్న దృష్ట్యా బార్ ఏర్పాటుకు అనుమతులు జారీ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు చల్లా సురేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మట్ట సత్యనారాయణగౌడ్, ఎల్.నర్సి రెడ్డిలతో పాటు డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ ఆలయంవద్ద ఏర్పాట్లు : బేతి


నల్ల పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బేతి తదితరులు

**ఉప్పల్, జూలై 22 ప్రభాతవార్త :** ఉప్పల్ నల్ల పోచమ్మ బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయంవద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం నల్ల పోచమ్మ ఆలయం వద్ద బోనాల ఉత్సవాల సందర్భంగా అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో గుంతలు లేకుండా క్రాంకిట్ వేయించి, పరిసరాలను శుభ్రం చేయాలని కోరారు. భక్తులకు ఆటంకం లేకుండా పటిష్ట ఏర్పాట్లు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలు చోట్ల చేపడుతున్న పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసి శ్రీనివాసులు, ఇంజనీర్ ఎల్.నాగేందర్, డిఇ నిఖిల్‌రెడ్డి, శానిటేషన్ డిఇ చందన, ఆలయ కమిటి నేతలు మేకల శివారెడ్డి, పోగుల దయాకర్‌రెడ్డి, నల్ల రాజిరెడ్డి, బిక్కుమళ్ల అంజయ్యగుప్త, గుమిడెల్లి నారాయణ, బిఆర్ఎస్ నేతలు వెంకటేశ్వర రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వేముల సంతోష్‌రెడ్డి, ఎం.మధుసూధన్‌రెడ్డి, చింతల నరసింహారెడ్డి, గుడి మధుసూధన్‌రెడ్డి, పంగ మహేందర్‌రెడ్డి, సత్యపాల్‌రెడ్డి, అన్య వెంకటేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి


సిఎం కెసిఆర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఛైర్మన్ వాసుదేవరెడ్డి

**మలక్‌పేట, జూలై 22 ప్రభాతవార్త :** దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని వికలాంగుల సంక్షేమ శాఖ ఛైర్మన్ వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 3016 నుండి మొత్తం రూ. 4116కు పెంచడంతో దివ్యాంగుల సమాజం తరపున కృతజ్ఞతలు తెలియజేయడంతోపాటు దివ్యాంగుల పలు అంశాలగురించి ఛైర్మన్ వాసుదేవ రెడ్డి సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు గృహలక్ష్మి పథకంలో 5 శాతం రిజర్వేషన్, బదిరులకు ప్రత్యేక డిగ్రీ కాలేజ్ ఏర్పాటు, దివ్యాంగుల రోస్టర్ 56వల ఎదుర్కుంటున్న ఇబ్బందుల గురించి సిఎం కెసిఆర్‌కు తెలుపడంతో స్పందించిన సిఎం కెసిఆర్ వెంటనే అమలు చేయాలని సిఎస్ శాంతకుమారికి చెప్పడం జరిగిందన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి 10 సంవత్సరాలలో సుమారు 10 వేల కోట్లు ఖర్చుపెట్టిన గొప్ప నాయకుడు సిఎం కెసిఆర్ అని పేర్కొన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌తో నిరు పేదలకు చేయూత


లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

**తార్నాక, జూలై 22 ప్రభాతవార్త:** సీఎం రిలీఫ్‌ఫండ్‌ద్వార ఎంతో మంది పేదలకు ప్రభుత్వం చేయుత నివ్వడం జరుగుతుందని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో పలువురి లబ్దిదారులకు సీఎం ఆర్ఎఫ్ ద్వార మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో రాష్ట్ర ప్రజలకు నేనున్నానని బరోసా కల్పిస్తూ వారి వైద్యం కోసం సీఎంఆర్ఎఫ్ ద్వార ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్ కళ్యాణ్, కిరణ్‌కుమార్, మల్లారెడ్డి, ఠాగూర్ ప్రశాంత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ కమిషనర్‌కు కార్పొరేటర్ల సన్మానం


మీర్‌పేట్ నూతన కమిషనర్‌ను కలిసిన బిజెపి కార్పొరేటర్ల బృందం

**సరూర్‌నగర్, జూలై 22 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్ నూతన కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వాణిని బిజెపి కార్పొరేటర్ల బృందం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించింది. శనివారం కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కార్పొరేటర్లు కార్పొరేషన్ కార్యాలయానికి తరలివచ్చి కమీషనర్‌ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛానిచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెండ్యాల శివపార్వతి నర్సింహ, మద్ది సబితారాజశేఖర్‌రెడ్డి, కీసర హరినాథ్‌రెడ్డి, కీసర జమునా కృష్ణారెడ్డితో పాటు జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్, పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ, ప్రధాన కార్యదర్శులు కోదూరు సోమేశ్వర్, గాజుల మధు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

**కమీషనర్‌ను సన్మానించిన బిఆర్ఎస్ కార్పొరేటర్లు**

అదే విధంగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఎనుగుల అనిల్‌కుమార్ యాదవ్, సిద్దాల లార్డ్స్ బీరప్ప, పార్టీ నాయకుడు రాజ్‌కుమార్‌లు నూతన కమీషనర్‌ను వాణిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

## కర్మన్‌ఘాట్ దేవాలయానికి టివిల వితరణ



టివిలు అందజేస్తున్న బసిగూడె ం జంగారెడ్డి

**సైదాబాద్, జూలై 22 ప్రభాతవార్త:** కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానంలోని సిసి కెమరాల పుటేజిలను వీక్షించేందుకు రూ.80 వేలు విలువ గల రెండు ఎల్ఇడి టివిలను మాజీ ధర్మకర్త బసిగూడెం జంగారెడ్డి దంపతులు దేవాలయానికి అందజేశారు. బిఆర్ఎస్ నాయకులు నల్ల రఘుమారెడ్డితో కలిసి శనివారం జంగారెడ్డి టివిలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధిలో దాతలు భాగసామ్యములు కావాలన్నారు. జంగారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సలహాలు, సూచనలతో దేవాలయం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ముదువు రాజిరెడ్డి, యాదిరెడ్డి, సురేందర్‌రెడ్డి, సురేష్‌గౌడ్, సామ రంగారెడ్డి, అర్చకులు సంతోష్ కుమార్ శర్మ, శ్రవణ్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.